దేశానికి దిక్సూచిగా సర్వే చేస్తున్నాం : మంత్రి పొన్నం

ఉప్పల్: రాష్ట్ర ప్రభుత్వం దేశానికే దిక్సూచిలా కులగణన సర్వే చేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం ఉప్పల్ భగాయత్‌లో దేవాంగ సంక్షేమ సంఘం, దేవాంగ గ్లోబల్ సెంటర్ వద్ద నిర్వహించిన కార్తీక వనభోజన, ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'మన హక్కు, మన వాటా కోసం ఐక్యంగా ఉండాలని' మంత్రి సూచించారు. ప్రభుత్వం మొదటి సంవత్సరం కావడం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా కొంత ఇబ్బంది ఉందని, వచ్చే ఏడాది నాటికి భవనాలను పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఒక పూట పస్తులున్నా.. మీ పిల్లలకు మంచి విద్యను అందించాలని సూచించారు. అనంతరం హెచ్‌ఎండీఏ మాజీ కమిషనర్


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు

చిరంజీవులు ప్రభుత్వ స్థలాల్లో వృద్ధాశ్రమం, హాస్టళ్ల ఏర్పాటుపై మాట్లాడారు. విశిష్ట అతిథిగా కుల గురువు హంపీ పీఠాధిపతి దయానంద హాజరయ్యారు.

ఆహ్లాదాన్ని అందించేందుకు పార్కులు దోహదం

రూ.5 లక్షలతో చిల్డ్రన్ పార్కు సుందరీకరణ

గౌతంనగర్: ప్రజలకు ఆహ్లాదాన్ని అందించడానికి పార్కులు దోహదపడుతాయని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. దయానంద్‌నగర్‌లో కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూ.5 లక్షలతో సుందరీకరించిన చిల్డ్రన్స్ పార్కును ఆదివారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మేకల సునీతారాముయాదవ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాలనీలో పార్కులు ఉండటం వల్ల ఉదయం, సాయంత్రం వేళల్లో చిన్నారులు, వృద్ధులు సేద తీర్చుకోవడానికి ఉపయోగపడతాయన్నారు. సొంత నిధులతో పార్కును సుందరీకరించుకున్న దయానంద్‌నగర్ కాలనీ సం


దయానంద్‌నగర్‌లో పార్కును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి

క్షేమ సంఘం ప్రతినిధులను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అభినందించారు. నాయకులు మేకల రాముయాదవ్, దయానంద్‌నగర్ కాలనీ అధ్యక్షులు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి రాము తదితరులున్నారు.

వీరశైవుల అభ్యున్నతికి తోడ్పాటు

కుషాయిగూడ: వీరశైవుల అభ్యున్నతికి తోడ్పాటును అందిస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. కాప్రా వీరశైవ సమాజం కార్తీకమాస వనభోజన సుమారాధన కార్యక్రమాన్ని ఆదివారం వాసవీశివనగర్ కాలనీలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. మీ పిల్లల ఉన్నత చదువులకు కావాల్సిన సహకారం అందజేస్తానని, ఐకమత్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని సూచించారు. వీరశైవ సమాజం అధ్యక్షుడు ప్యాట జ్ఞానేశ్వర్, గౌరవ అధ్యక్షుడు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

విశ్వనాథం, పద్మారెడ్డి, మహేష్‌గౌడ్, మర్రి మోహన్‌రెడ్డి, రమేష్‌యాదవ్, లింగేశ్వర్, శివ, శశికుమార్, గంగా ఈశ్వరయ్య, శివానంద్, శంభులింగం, సిద్దేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రీడా దినోత్సవం


క్రీడోత్సవాలను ప్రారంభిస్తున్న దృశ్యం

రామంతాపూర్: హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ డాక్టర్ సల్లారం నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడోత్సవాలను మాజీ ఐఏఎస్ అధికారి చిత్రారామచంద్రన్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం పలు క్రీడల్లో పాల్గొని విజేతలకు ఆమె బహుమతులు ప్రదానం చేశారు. క్రీడలు శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. పబ్లిక్ స్కూల్ సొసైటీ అధ్యక్షుడు గుస్తి గనోరియా, ఫయాజ్‌ఖాన్, మాజీ ఎమ్మెల్యే భేతిసుభాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియంలో కనీస వసతులు కల్పించాలి

రామంతాపూర్ : ఉప్పల్, చిలుకానగర్ డివిజన్‌లోని ఇండోర్ బ్యాడ్మింటన్ స్టేడియంలో సౌకర్యాలు ఏర్పాటు చేయాలని బ్యాడ్మింటన్ క్రీడాకారులు వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. స్పోర్ట్స్ అడిషనల్ కమిషనర్‌తో చర్చించి త్వరలోనే బ్యాడ్మింటన్ స్టేడియంలో విద్యుత్ దీపాలు, ఇతర అనేక సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని ఆమె హామీ ఇచ్చారు.



ఆలయాలు ప్రశాంతతకు నిలయాలు


కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న మేయర్ అజయ్‌యాదవ్

బోడుప్పల్: ఆలయాలు ప్రశాంతతకు నిలయాలుగా ఉండాలని బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్‌యాదవ్ అన్నారు. బోడుప్పల్ పెంటారెడ్డి కాలనీలోని నిమిషాంబదేవి అన్నదానం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన అన్నప్రసాద భవన ప్రారంభోత్సవానికి ఆదివారం ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ భక్తి మార్గాన్ని ఎంచుకుని సన్మార్గంలో నడవాలని సూచించారు. అనంతరం 2025 సంవత్సరం వార్షిక కేలండర్‌ను ఆవిష్కరించారు. బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, కార్పొరేటర్ చీరాల నర్సింహ్మ, బీ– బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్, నేతలు దానగల్ల యాదగిరి, ఆలయ చైర్మన్ వినోద్‌కుమార్, ప్రధాన కార్యదర్శులు అశోక్‌కుమార్, శ్రీనివాస్, రాష్ట్ర నకాష్ సంఘం ప్రధాన కార్యదర్శి కొరిచర్ల శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలి

టాలెంట్ పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ

బోడుప్పల్: విద్యార్థులు కష్టపడి చదువుకుని తమ ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ అన్నారు. బోడుప్పల్ 18వ డివిజన్‌లోని సహస్ర అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఆదివారం ఆయన మెమెంటోలు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి పట్టుదలతో కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయిలో ఉండేందుకు కృషి చేయాలని సూచించారు. స్థానిక కార్పొరేటర్ హేమలత, మేడ్చల్


మాట్లాడుతున్న మేయర్ అజయ్‌యాదవ్

నియోజకవర్గ బీ– బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్, సహస్ర అకాడమీ డైరెక్టర్ నరేష్, ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, నేతలు నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు న్యాయం చేయాలి

- తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం
- పార్టీలకతీతంగా 450 మందికి సత్కారం

అల్వాల్: కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఉద్యమకారులకు తగిన న్యాయం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ చీమ శ్రీనివాస్‌రావు అన్నారు. ఆదివారం అల్వాల్‌లోని సంజీవరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ముందుగా బతుకమ్మలు, బోనాలు, పోతరాజులతో ఊరేగింపుతో బయలుదేరి ఉత్సాహంగా ఫంక్షన్‌హాల్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలకు అతీతంగా 450 మంది ఉద్యమకారులను సత్కరించారు.

250 గజాల స్థలం కేటాయించాలి..

తెలంగాణ బోర్డును ఏర్పాటు చేసి ఒక్కొక్కరికి 250 గజాల స్థలం కేటాయించాలని శ్రీనివాస్‌రావు అన్నారు. ఉద్యమకారులు పడు


అల్వాల్‌లో ఊరేగింపుగా నినాదాలు చేస్తూ..

తున్న అవస్థలను గ్రహించి ఓ కమిటీని ఏర్పాటు చేసి వారికి న్యాయం చేయాలని కోరారు. వారికి గుర్తింపుకార్డులు ఇచ్చి ప్రతి నెల పెన్షన్ రూపంలో ఆదుకోవాలన్నారు. ఫోరం ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి, మల్కాజిగిరి నియోజకవర్గం అధ్యక్షులు పుటాల కృష్ణ, ఉద్యమకారులు పిట్టల రవీందర్, బద్దం పరుశురాంరెడ్డి, రావుల అంజయ్య, వెంకన్న, మురుగుష్ ఉదయ్, శోభన్‌బాబు, సంతోష్, సుధీర్, మల్లేష్, ఖలీల్, నర్సింగ్, సతీష్,


పోతరాజుల విన్యాసాలు, బతుకమ్మలతో..

దండుగుల వెంకటేష్, వెంకటేష్‌యాదవ్, రాజేష్, సతీష్, శ్యామల, సులోచన ఉన్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి


ఎంపీ ఈటల రాజేందర్‌తో కుర్మన్న

మల్లాపూర్: జీహెచ్‌ఎంసీ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ.. ఆదివారం మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు కాప్రా సర్కిల్ అధ్యక్షులు జి.కుర్మన్న వినతిపత్రం అందజేశారు. కార్మికుల సమస్యలను తనవంతుగా పరిష్కరిస్తానని ఎంపీ హామీ ఇచ్చిన్నట్లు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

మల్కాజిగిరి: బలరాంనగర్, సీతారాంనగర్ ప్రాంతాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. ఆదివారం ఆయన కాలనీల్లో పర్యటించారు. పలుచోట్ల రోడ్లు దెబ్బతిన్నాయని, కొన్నిచోట్ల ఓపెన్ నాలాలు ఉన్నాయని వాటి స్థానంలో యూజీడీ నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరారు. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లానని త్వరలోనే అధికారులతో కలిసి పర్యటించి ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని వారికి కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఇంటింటికి వచ్చి చెత్త సేకరణ చేస్తున్న కార్మికులకే చెత్తను అందజేయాలని, బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేయకుండా ఉండాలని కోరారు. నాగరాజ్, వెంకటేష్, వికాస్, అశోక్, శాంతి, కృష్ణకుమారి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

మౌలాలి: మౌలాలి డివిజన్‌లోని గాయత్రినగర్‌లో సాయిబాబా గుడి వద్ద రూ.14 లక్షలు నిధులతో సీసీరోడ్డు పనులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మంజూరు చేయించారు. ఈ పనులను గాయత్రినగర్ అసోసియేషన్ అధ్యక్షులు కంటెకర్ మహేష్ ప్రారంభించారు. కాలనీ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ దయాకర్, జాయింట్ సెక్రటరీ గంగాధర్, ట్రెజరర్ లియో మైకల్, కాలనీ అడ్వైయిజర్స్ జె.స్వామి, రాజేందర్, కృష్ణారెడ్డి, సుదర్శన్, బిక్షపతి, వెంకన్న, కాలనీ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఆదిత్య, కాలనీవాసులు పాల్గొన్నారు.

కాలనీల అభివృద్ధికి కృషి చేస్తా

బోడుప్పల్: కాలనీల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తానని 23వ డివిజన్ కార్పొరేటర్ రాసాల వెంకటేష్‌యాదవ్ అన్నారు. మల్లయ్యనగర్ కాలనీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మల్లయ్యనగర్‌లో కమ్యూనిటీహాల్ భవనం, హైమాస్ట్ లైట్లు, మల్లయ్యనగర్ ముఖద్వారం ఏర్పాటుకు త్వరలో కృషిచేస్తానన్నారు. మల్లయ్యనగర్ కాలనీ అధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు వెంకటేష్‌ముదిరాజ్, కార్యదర్శి రామాంజనేయులు, కోశాధికారి అంజల్‌రెడ్డి, సలహాదారులు నాగభూషణం, స్వామి, కాలనీవాసులు పాల్గొన్నారు.

లక్ష బిల్వార్చన

గౌతంనగర్: కార్తీ మాసం సందర్భంగా వాణీనగర్‌లోని విజయవినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం ఉమామహేశ్వరస్వామికి లక్షబిల్వార్చనతో అలంకరించారు.


ప్రత్యేక అలంకరణలో ఉమామహేశ్వరస్వామి

మాజీ సీఎం కేసీఆర్‌తో భేటీ


కేసీఆర్‌తో ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్ సునీత దంపతులు

గౌతంనగర్: గత ప్రభుత్వ హయాంలోనే ప్రజా సంక్షేమం సాధ్యమైందని మాజీ సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీతారాముయాదవ్ దంపతులు మాజీ సీఎంను మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు.


ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, వెంకన్న

ఉద్యమ స్ఫూర్తితో పోరాడండి..

మల్కాజిగిరి: ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న ప్రభుత్వంపై ఉద్యమ స్ఫూర్తితో పోరాడాలని మాజీ సీఎం కేసీఆర్ సూచించారని మల్కాజిగిరికి చెందిన బీఆర్ఎస్ నేత మాజీ జేఏసీ చైర్మన్ వెంకన్న తెలిపారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డితో కలిసి మాజీ సీఎం కేసీఆర్‌ను కలిశారు. ప్రభుత్వంపై పోరాడుతూ ప్రజల పక్షాన నిలబడాలని సూచించారని, ఆయన బాటలో నడుస్తామన్నారు.

సేవాభావాన్ని అలవర్చుకోవాలి


కుట్టుమిషన్లు అందజేసిన సురేష్‌కుమార్

కుషాయిగూడ: ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ లయన్ కృష్ణప్రసాద్ అన్నారు. లయన్స్ క్లబ్ పీఎంజేఎఫ్ సురేష్‌కుమార్ మంద పుట్టినరోజు సందర్భంగా రూ.45 వేల విలువైన కుట్టుమిషన్లను పేద మహిళలకు అందజేశారు. పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం రూ.1,20,000 ఆర్థికసాయం అందజేశారు. లయన్స్ ప్రతినిధులు కళ్లెం కృష్ణారెడ్డి, కేఎస్.రెడ్డి, శేఖర్‌రెడ్డి, విజయ్‌కుమార్, కె.హనుమంతరావు, మనోజ్‌కుమార్‌యాదవ్, నాగన్న, దత్తు, పజ్జూరి పావనీరెడ్డి, రూప సుధాకర్‌రెడ్డి, పెంటయ్యగౌడ్, రాఘవరెడ్డి, వంజరి ప్రవీణ్, జనార్దన్‌గౌడ్, రవికుమార్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు ఘటనల్లో గంజాయి విక్రేతల రిమాండ్


గంజాయితో పట్టుబడిన నిందితులు

మల్కాజిగిరి: గంజాయి విక్రయిస్తున్న నలుగురిని అరెస్ట్ చేసిన ఘటన మల్కాజిగిరి ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్టీఎఫ్ సీఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. మల్కాజిగిరి యాదవనగర్‌లోని తిరుమలగిరి రెసిడెన్సీలో గత కొంతకాలంగా అద్దెకు ఉంటున్న సాయికిరణ్, తేజ వీరసాయి, రమణరాయన్, చంద్రశేఖర్‌లు ఏపీ, బెంగుళూరులోని కొన్ని ప్రాంతాల నుంచి గంజాయి తీసుకుని వచ్చి విక్రయిస్తున్నారు. కాగా విశ్వసనీయ సమాచారంతో ఎస్టీఎఫ్ పోలీసులు దాడిచేసి 1.1 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను మల్కాజిగిరి ఎక్సైజ్ పోలీసులకు అప్పగించడంతో రిమాండ్‌కు తరలించారు.

మరో ఘటనలో ముగ్గురు..

అల్వాల్: గంజాయి విక్రయిస్తున్న ముగ్గురుని అల్వాల్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్సై శంకర్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం..మచ్చబొల్లారంలో నివసించే ఫరీద్ అహ్మద్ (21) శ్రీనాథ్(23) ఖలీల్ అహ్మద్(20)లు కలిసి గంజాయి విక్రయానికి పాల్పడుతున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకొని వారి నుంచి 1.2 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉచిత వైద్య శిబిరం

అల్వాల్: అల్వాల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఓల్డ్ అల్వాల్ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్‌హాల్‌లో 14వ ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, మొబైల్ మెడికల్ యూనిట్ మల్కాజిగిరి డిస్టిక్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో సుమారు 55 మంది హాజరై బీపీ, షుగర్, ఆర్థోపెడిక్ పరీక్షలు చేయించుకున్నారు. అర్హులైన వారికి ఉచితంగా మందులు పంపిణీ


వైద్య శిబిరంలో అల్వాల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు

చేశారు. అల్వాల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు, వైద్యబృందం పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే పర్యటన

మల్లాపూర్: ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బందారం శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. ఆదివారం నాచారం డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ కాలనీలో కాంగ్రెస్ నేతలు ఇంటింటికి తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్ల దుస్థితి, విద్యుత్ సమస్యలు, వైద్య సహాయం తదితర సమస్యలు తమ దృష్టికి వచ్చాయని, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. కాంగ్రెస్ సీనియర్ పార్టీ నేతలు నాచారం మహంకాళి ఆలయ చైర్మన్ కృష్ణారెడ్డి, సేవాదళ్ వెంకటేశ్వర్లు, బండారి రఘు, సునీల్‌రెడ్డి, రాకేష్, రేవంత్, శ్రావణ్‌గౌడ్, ఇమ్రాన్, బాలుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

బోడుప్పల్: విద్యుత్ మరమ్మతుల కారణంగా పలు కాలనీల్లో సోమవారం విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నట్లు ఏఈ వేణుగోపాల్ ఓ ప్రకటనలో వెల్లడించారు. 11కేవీ ఆంజనేయ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ద్వారకానగర్ ఫేస్1, 2, కేశవనగర్, ఆంజనేయనగర్, గాయత్రీనగర్ కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

సీసీఎస్ నూతన కమిటీ ఏకగ్రీవం


ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గం

కుషాయిగూడ: చర్లపల్లి కాలనీల సమాఖ్య (సీసీఎస్) నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఈ మేరకు ఆదివారం శివసాయినగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షుడిగా పద్మారెడ్డి, ఉపాధ్యక్షులుగా సురకంటి సత్తిరెడ్డి, గంప కృష్ణ, శ్రీనివాస్‌నాయక్, బుచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఉమారాణి, కోశాధికారిగా సింగిరెడ్డి నరసింహారెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా వెంకట నర్సింహ్మారెడ్డి, యావపురం రవి, సారా వినోద్, కార్యవర్గసభ్యులుగా లంకదాసరి సుధాకర్, పెంటేష్ ఎన్నికయ్యారు.

మల్లాపూర్ రెడ్డి సంఘం నూతన కార్యవర్గం


నూతన కమిటీ సభ్యులతో కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్: మల్లాపూర్ బ్రహ్మపురి కాలనీలోని రెడ్డి సంఘం భవన్‌లో మల్లాపూర్ రెడ్డి సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కాసం రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా దోమ శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారిగా ముత్యంరెడ్డి, సహ కోశాధికారిగా పాటి రాజిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి నూతన కమిటీ సభ్యులను సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. గతంలో మల్లాపూర్‌లో రెండు రెడ్డి సంఘాలు ఏకమై ఒక సంఘంగా ఏర్పాటు కావడం సంతోషకరమన్నారు. మాజీ అధ్యక్షులు గూడురు శైలేష్‌రెడ్డి, ఎన్నికల కమిటీ సభ్యులు యాస కృష్ణారెడ్డి, మల్లారెడ్డి, ధర్మారెడ్డి, రంగారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, పద్మారెడ్డి, నర్సిరెడ్డి, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళా కార్మికులకు చీరల పంపిణీ

మల్కాజిగిరి: మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న జీహెచ్‌ఎంసీ రిక్షా మహిళా కార్మికులకు చీరలను పంపిణీ చేశారు. తన మనువడి


చీరలు పంపిణీ చేస్తున్న మైనంపల్లి

పుట్టినరోజు సందర్భంగా అన్నదానం చేశారు. కార్పొరేటర్లు ప్రేమ్‌కుమార్, జితేంద్రనాథ్, నాయకులు నిరంజన్, సతీష్‌కుమార్, వెంకటేష్‌యాదవ్, లక్ష్మీకాంత్‌రెడ్డి తదితరులున్నారు.

వరప్రసాద్‌కు అవార్డు ప్రదానం


అవార్డును అందజేస్తున్న సినీ హీరోయిన్ కీర్తి సురేష్

రామంతాపూర్: ఉప్పల్, మేడిపల్లి, రామంతాపూర్, నాగోల్‌తో పాటు నగరంలో వివిధ ప్రాంతాల్లో విస్తరించి ఉన్న ఎస్వీఎం గ్రూప్ ఆఫ్ హోటల్స్ చైర్మన్ మేక వరప్రసాద్‌కు అవుట్ లుక్ మ్యాగజైన్ వెస్ట్ హాస్పిటాలిటీ అవార్డు ప్రకటించింది. ఈ మేరకు ఆదివారం ప్రముఖ సినీనటి కీర్తి సురేష్ ఈ అవార్డును ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్వీఎం గ్రాండ్ హోటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పాలకూరి సరిత ఆయనకు అభినందనలు తెలిపారు.

అర్చకులకు సన్మానం



గౌతంనగర్: గౌతంనగర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జునగర్ మల్లన్న దేవాలయంలో చిలుకూరు బాలాజీ శివాలయం ప్రధాన అర్చకులు సురేష్ అత్మారాం మహారాజ్, హనుమాన్ చాలీసా టీం ఫౌండర్ ప్రదీప్‌రాజుల సంయుక్త ఆధ్వర్యంలో మల్కాజిగిరిలో ఉన్న అర్చకులను ఘనంగా సన్మానించారు. మల్కాజిగిరి సర్కిల్ అర్చకులు, మల్లన్న ఆలయం నిర్వాహకులు సిరిగిరి విజయ్ పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శన


ఉప్పల్ మినీ శిల్పారామంలో ప్రదర్శనతో కళాకారులు

ఉప్పల్: ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. నాట్య గురువు అర్ధనారీశ్వరం వెంకట్ జ్ఞాపకార్థం నిర్వహించిన పలు కార్యక్రమాలు వెంకట్ శిష్యబృందం ప్రదర్శించి మెప్పించారు. 'గజానన యుతం, అంబవరకు, మిశ్రత సంగీత జతిస్వరం, విన్నపాలు వినవలే' తదితర అంశాలతో కళాకారులు మెప్పించారు.